**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది : 12.05.2024** **సమయం : 1310 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1. రాష్ట్రంలో రేపు జరగబోయే లోక్ సభ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.**

**2. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల పోలింగ్ కూడా రేపు జరుగుతుంది.**

**3. మొత్తం 17 లోక్ సభ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు.**

**4. రాష్ట్రం లో 35 వేలకు పైగా వున్న, పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలు, సిబ్బంది, ఇతర పోలింగ్ సామాగ్రి, తరలింపు ప్రక్రియ కొనసాగుతోంది.**

లీడ్ పోలింగ్

-రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. రేపు ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ జరుగుతుంది. వామపక్ష తీవ్రవాద ప్రాబల్యమున్న 5 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటల వరకు, మిగతా 106 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో సాయంత్రం 6 వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని సిర్పూర్, ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్లు, పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, వరంగల్

నియోజకవర్గంలోని భూపాలపల్లి సెగ్మెంటు, మహబూబాబాద్ పరిధిలోని ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం, ఖమ్మం పరిధిలోని కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంటు పరిధిలో సాయంత్రం 4 వరకే పోలింగ్ ఉంటుంది. మిగతా ప్రాంతాల్లో సాయంత్రం సాయంత్రం 6 వరకు పోలింగ్ కొనసాగుతుంది. తెలంగాణలో లోక్‌సభతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంటు ఉపఎన్నిక పోలింగ్ కూడా రేపు ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరగనుంది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఇక్కడ ఉపఎన్నిక నిర్వహిస్తున్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 12 గుర్తింపు కార్డులో ఏదేని  ఒకదానితో వచ్చి తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం కోరింది.

--(DESK)

**పోలింగ్ కేంద్రాలు**

-పోలింగ్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల 809 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. పోలింగ్ శాతం పెంచేందుకు కుమురం భీం ఆసిఫాబాద్, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, రంగారెడ్డి, కరీంనగర్, నిర్మల్, మెదక్, భువనగిరి, నిజామాబాద్, ములుగు జిల్లాల్లో మారుమూల ప్రాంతాలు, గిరిజన తండాల్లో అతికొద్ది మంది ఓటర్లు ఉన్నప్పటికీ ఈసారి అదనంగా 453 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 61 పోలింగ్ కేంద్రాల్లో పది మంది లోపే ఓటర్లు ఉన్నారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అచ్చంపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లోని మన్ననూరులో కేవలం 10 మంది ఓటర్లే ఉన్నారు. 11 కేంద్రాల్లో 25 లోపు, 22 పోలింగ్ కేంద్రాల్లో 50 లోపు 54 కేంద్రాల్లో వందలోపు

ఓటర్లు ఉన్నారు. పోలింగ్ బూత్‌లో ఆరుగురు సిబ్బంది ఉంటారు. ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు ఏపీవోలు, ఒక ఓపీపీ, ఒక బీఎల్వో, ఒక వాలంటీర్ విధుల్లో ఉంటారు. పోలింగ్ కేంద్రాలకు  ఇ వి ఎంలు, సిబ్బంది, ఇతర సామాగ్రి తరలింపు ఇప్పటికే ప్రారంభమైంది. ఈవీఎమ్‌లను తీసుకెళ్లే వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు ఎస్కార్టు, వీడియో చిత్రీకరణ ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష 5 వేల 19 ఈవీఎమ్ యూనిట్లను వినియోగించనున్నారు.

--డెస్క్

బందోబస్తు

-పోలింగ్ సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రానికి చెందిన పోలీసులు, ఇతర యునిఫాం సిబ్బంది సుమారు 65వేల మందితో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే 20 వేల మందితో బందోబస్తు ప్రణాళికల చేశారు. కేంద్రం నుంచి 160 కంపెనీల సాయుధ బలగాలు కూడా వచ్చాయి. పోలింగ్ ముగిసే వరకు రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ఎన్నికలకు సంబంధించిన బల్క్ ఎస్‌ఎంఎస్‌లపై నిషేధం కొనసాగుతుంది.

--డెస్క్

ఓటర్లు

రాష్ట్రంలో 3 కోట్ల 32 లక్షల ఓటర్లు ఉండగా 96 శాతం మందికి ఇప్పటికే ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. వెబ్‌సైట్, యాప్‌తో పాటు 1905 ఫోన్ నంబరుకు

ఓటరు కార్డు నంబరు ఎస్ఎంఎస్ చేసి పోలింగ్ కేంద్రం వివరాలు తెలుసుకోవచ్చునని ఎన్నికల సంఘం తెలిపింది.

--డెస్క్

అభ్యర్థులు

-మొత్తం 17 లోక్ సభ నియోజకవర్గాల్లో 525 మంది అభ్యర్థులు బరిలో నిలవగా వారిలో 50 మంది మహిళలు ఉన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల్లో 68 మంది జాతీయ, ప్రాంతీయ పార్టీల అభ్యర్థులు కాగా 285 మంది ఇండిపెండెంట్లు ఉన్నారు. అత్యధికంగా సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో 45 మంది పోటీలో ఉండగా అతితక్కువగా ఆదిలాబాద్‌లో 12 మంది బరిలో నిలిచారు. కంటోన్మెంట్ ఉపఎన్నికకు 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

--(DESK)

**సెలవు**

రేపు పోలింగ్ సందర్భంగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు ప్రకటించింది. ప్రైవేట్ సంస్థలు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరిం చింది.

--(DESK)

పోలింగ్- కరీంనగర్

-కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమెల సత్పతి తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా

ప్రతి పోలింగ్ స్టేషన్ లో  తగిన వసతులు ఏర్పాట్లు చేసినట్లు పమెల ఆకాశవాణి కి తెలిపారు.

--పమెల సత్పతి  బైట్

కరీంనగర్ -పోలీస్

-పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడానికి పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తెలిపారు. జిల్లాలో 54 క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని, స్థానిక పోలీసులకు తోడు నాలుగు కంపెనీల బలగాలను బందోబస్తుకు వినియోగిస్తున్నామని ఆయన ఆకాశవాణికి చెప్పారు.

--మహంతి- బైట్

వనపర్తి

వనపర్తి జిల్లా లో ఎన్నికల సామాగ్రి పంపిణీ  కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ నేతృత్వంలో ప్రారంభించారు. వనపర్తి సెగ్మెంట్ లో ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలు,ఏడు మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాశవాణి కి తెలిపారు.

బైట్

--(PTC)

భద్రాద్రి కొత్తగూడెం

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో  పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ కొనసాగుతోంది. రేపు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని.. ఓటర్లందరూ ఈ విషయాన్ని గమనించి వీలైనంత తొందరగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరారు. జిల్లావ్యాప్తంగా 1105 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. వాటిలో 146 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి అక్కడ సిఆర్పిఎఫ్ బలగాలను మోహరించారు.

--(PTC)

ఖమ్మం- పోలింగ్

-హోం ఓటింగ్ లో ఖమ్మం నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందంజలో ఉందని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వీపీ  గౌతమ్ తెలిపారు. రేపటి పోలింగ్ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 1,896 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటిలో మొత్తం 16లక్షల31వేల039 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని ఆయన ఆకాశవాణి కి చెప్పారు.

BYTE

--(PTC)

పోలింగ్-పెద్దపల్లి

-పెద్దపల్లి లోక్ సభ స్థానానికి పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. నియోజక వర్గం లోని పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, మంథని, మంచిర్యాల , బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు.

--(PTC-KNR)

మహిళా పోలింగ్ కేంద్రాలు

-వరంగల్ లోక్ సభ స్థానం పరిధిలో మహిళల ఓటింగ్ శాతం పెంచే ఉద్దేశంతో ఎన్నికల సంఘం మహిళా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించే సిబ్బంది కూడా మహిళలే. వరంగల్ నగరంలో కొత్తవాడ గోల్డెన్ ఓక్ స్కూల్, మండి బజార్ కిడ్డీ కూప్ స్కూల్, ఉర్సు ప్రభుత్వ ఎయిడెడ్ శ్రీ వెంకటేశ్వర స్కూల్, శంభునిపేట జి హెచ్ ఎస్, గిర్మాజీపేట లలో మహిళా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

--(PTC)

పోలింగ్- నల్లగొండ

-నల్లగొండ లోక సభ ఎన్నికల నిర్వహణకు అన్నిరకాల ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన చెప్పారు. ఎన్జీ కళాశాల లో పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆమె

సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి  పోలింగ్ విధులు కేటాయించి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసారు.

--(PTC)

పోలింగ్- నిర్మల్

-నిర్మల్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల  చెప్పారు I1600 మంది పోలీస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఓటర్లను ప్రలోభ పెట్టి, ఎన్నికలను ప్రభావితం చేసే అయినా 1950 నంబర్ కు లేదా సి- విజిల్ యాప్ లో  ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

--(PTC)